





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18వ వసంతంలోకి...

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 28, అక్టోబర్ 2024 8 పేజీలు




- కీచక పంతుళ్ళ భరతం పట్టేందుకు బాలల సాధికారిత సంఘాలు
- బాలల సంరక్షణే ధ్యేయం
- నవంబర్ 4 నుంచి సాధికారిత సంఘాల అమలు
- పాఠశాలలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు

"సభ్య సమాజం తలదించుకునేలా.. పాఠాలు చెప్పే పంతులు వక్రబుద్ధి.. వంకర చూపులకు ఇక చెల్లు చీటీ. పాఠశాలలో చదివే ఆడపిల్లల పట్ల అసభ్య పదజాలాలతో మాట్లాడి వారిని వేధింపులకు గురి చేసే కీచక ఉపాధ్యాయుల భరతం పట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలకమైన చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది."

## పాఠశాలల్లో.. పంతులోరి వెకిలి చేష్టలకు పులిస్టాప్

వివరాలు 2లో..

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)**

బాలికల సంరక్షణ కోసం తరగతి గదులల్లో బాలికల రక్షించేందుకు బాలల సాధికారిక సంఘాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నవంబర్ 4 నుంచి అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇందుకు కావాల్సిన విధివిధానాల రూపకల్పన కోసం ప్రత్యేక కార్య చరణ ప్రణాళికలను రూపొందిస్తుంది. మహిళ రక్షణకు ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు అవుతున్నప్పటికీ కొన్నిచోట్ల బాలికల పట్ల లైంగిక దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటిని దృష్టిలో పెట్టుకొని బాలల సాధికారత సంఘాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుంది. బాలిక సాధికారత సంఘాలు పనితీరు పై ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సమక్షంలో ప్రతి నెలలో సమావేశం ఏర్పాటు చేసి బాలికలు భయాన్ని ఆందోళనలు తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకు ప్రతి పాఠశాలలో గ్రీవెన్స్ బాక్స్ ఏర్పాటు చేసి ఆ బాక్సులు హెచ్ఎం సమక్షంలో తెరిచి బాలికలకు జరుగుతున్న వేధింపుల పట్ల అప్రమత్తం చేసి ప్రాథమిక దశలోనే దానిని అరికట్టేందుకు దోహదపడుతుందంటున్నారు.

## కలెక్టర్ సారో మీరైనా స్పందించండి



- విచారణపై అధికారుల దోబూచులాట ఎందుకు?
- ముడుపుల మాయలో విచారణ సజావుగా సాగేనా?
- అక్రమాల పుట్ట బట్ట బయలయ్యేనా?
- మంత్రుల ఇలాకాలో రైతులకు న్యాయం జరిగేనా?

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో కూడా చేయలేనటువంటి ఎన్నో పథకాలను రైతన్నల కోసం ప్రవేశపెట్టి అమలుపరిచిన రైతన్నల కష్టాన్ని కాజేస్తున్న అక్రమార్కులకు అండగా నిలవడం వల్లనే రైతుల్లో కూడా వ్యతిరేకతను కూడగట్టుకుని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటమిపాలైంది.అవినీతి, అక్రమార్కులకు అండగా నిలుస్తూ నిరంకుశ పాలన చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు మార్పును కోరుకున్నారు.ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటూ.. ప్రజాపాలన చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.

2లో



## మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చర్యలు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క మల్లు

- 5 సంవత్సరాలలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు
- ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో మహిళలకు ప్రత్యేకంగా ఎం.ఎస్.ఎం.ఈ. పార్క్ ల ఏర్పాటు
- మహిళాభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలువనున్న తెలంగాణ
- మహిళల ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి రూ. 400 కోట్లు చెల్లిస్తున్న ప్రజా ప్రభుత్వం
- సమీకృత జిల్లా కలెక్టరేట్ బస్ స్టాప్ షెల్టర్, స్త్రీ టి స్టాల్, లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజనశాల, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించిన డిప్యూటీ సీఎం

7లో

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



2లో



# పాఠశాలల్లో పంతులోరి వెకిలి చేష్టలకు పులిస్టాప్

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో అక్కడక్కడ కీచక ఉపాధ్యాయుల చేతిలో బాలికలు వేధింపులకు గురవుతున్నారని అలాంటి ఉపాధ్యాయుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తూ బాలికల పట్ల అసభ్యంగా అమర్యాదగా వ్యవహరించడం లాంటి వాటిని అరికట్టి బాలల్లో ఆత్మ స్థైర్యం నింపేందుకు పాఠశాల స్థాయిలో బాలిక సాధికారిక సంఘాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం విస్తృత ప్రచారం చేపట్టాలని విద్యాశాఖను ఆదేశించింది. ఈ సాధికారత సంఘాల ద్వారా పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ బాక్సులో నిర్భయంగా విద్యార్థులకు జరుగుతున్న వేధింపులు, ఉపాధ్యాయుడు ప్రవర్తించే వికృత చేష్టలు నేరుగా చెప్పలేని బాలికలు ఈ గ్రీవెన్స్ బాక్స్ ను వినియోగించుకోవచ్చు. పాఠశాలలో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యల పట్ల ముందుగానే ప్రధానోపాధ్యాయులకు తెలియజేసే విధంగా ఈ గ్రీవెన్స్ బాక్స్ ఏర్పాటుచేసి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమక్షంలోనే తెరిచి విద్యార్థులు తెలిపిన సంబంధిత అంశాల పట్ల చర్చ జరిగి సంబంధిత వ్యక్తులు పై చర్య తీసుకునేందుకు ఉపయోగపడుతుంది. ప్రాథమిక స్థాయిలో ఏర్పటు చేసే కమిటీకి చైర్మన్ గా పాఠశాల హెచ్ఎం వ్యవహరించడం, సభ్యులుగా మహిళ ఉపాధ్యాయురాలు, ప్రతి తరగతి నుంచి ఇద్దరు చురుకైన విద్యార్థులు, స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని మహిళా కానిస్టేబుల్ ఉంటారు. ఈ కమిటీల ద్వారా ప్రతి నెలలో సమావేశం ఏర్పాటు చేసి బాలికల్లో భయాలని, ఆందోళనలు తొలగించడం ఆడపిల్లలకు శారీర మార్పుల పై అవగాహన కల్పించడం వంటి అంశాలను పరిగనంలోకి తీసుకుంటారని అందుకే ప్రభుత్వం బాలల సాధికారిక సంఘాన్ని ఏర్పాటు చేయనుంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయిలో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయా జిల్లాల కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరిస్తూ బాలికలకు ఎదురయ్యే సమస్యల పట్ల ప్రధాన ఏడూ అంశాలను పరిగణలోకి తీసుకొని వాటిపై చర్చించి సంబంధిత వారిపై చర్యలు తీసుకునేందుకు మార్గదర్శకాలను జారీ చేయనుంది. పాఠశాలలో ఏర్పాటు చేసే బాలల సాధికార సంఘాలను బలోపేతం చేసేందుకు కరపత్రాలు బ్యానర్లను ముద్రించి విస్తృత ప్రచారం చేయాలని అందుకు అవసరమయ్యే ఖర్చులను పారితోషకంగా ప్రతి పాఠశాలకు రూ 500 లను ప్రభుత్వం కేటాయించింది. జిల్లాస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశంలో సాధికారత సంఘాల సమస్యల స్థితిగతులపై పురోగతి తాజా విషయాలపై చర్చ జరగనుంది. నవంబర్ 4 నుంచి అమలయ్యే బాలల సాధికారత సంఘాల పనితీరును మెరుగుపరిచేందుకు అందుకు కేటాయించిన కమిటీలు పకడ్బందీగా వ్యవహరించి కీచక ఉపాధ్యాయుల పట్ల బాలలను అప్రమత్తం చేసి వారి నుండి రక్షించేందుకు కృషి చేయాల్సి ఉంది. పాఠాలు చెప్పే పంతుల వ్యవహార శైలిని ఎప్పటికప్పుడు గోప్యంగా గమనిస్తూ అలాంటి వారిపై పాఠశాల హెచ్ఎం హెచ్చరికలు జారీ చేసి ఆ ఉపాధ్యాయుడు ధోరణిపై దృష్టి సారించాల్సి ఉంది. కీచక ఉపాధ్యాయుల చేతుల్లో పడి బాలల జీవితం చిద్రం అవుతుంటే ప్రభుత్వం అలాంటి ఉపాధ్యాయులపై అమలయ్యే కఠిన చట్టాల ద్వారా పూర్తిస్థాయిలో శిక్షింపబడటానికి ప్రభుత్వం ఈ బాలల సాధికారత సంఘాల ప్రధాన ధ్యేయమని హెచ్చరిస్తుంది.

# కలెక్టర్ సారో మీరైనా స్పందించండి

మొదటి పేజీ తరువాయి

మంచి రోజులు వచ్చాయని ఆశపడిన కురవల్లి రైతులు గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘం ద్వారా తమ కష్టాన్ని కాజేసిన అక్రమార్కులను దండించి,వారి నుంచి కొల్లగొట్టిన రైతుల సొమ్మును కట్టించాలని మీడియాని ఆశ్రయించారు.మీడియా రైతు గోసను వరుస కథనాలుగా ప్రచురించడంతో మంత్రి విచారణకు ఆదేశించినట్టు సమాచారం.గత శనివారం కుర్నవల్లి సొసైటీ పై విచారణ అంటూ పలు పత్రికలో కథనాలు వచ్చాయి కానీ కనీసం సొసైటీ నుంచి గాని,అధికారులు వైపు నుంచి విచారణ జరుగుతుందని సమాచారం గ్రామంలో రైతన్నలకు తెలియదు.అసలు కథ ఇక్కడి నుంచి మొదలైంది.పత్రికల్లో వచ్చిన కథనాలను చూసి రైతన్నలు,మీడియా కుర్నవల్లి సొసైటీ వద్దకు చేరుకున్నారు. గంటల తరబడి వేచి చూసిన సొసైటీ సీఈఓ గాని,విచారణ అధికారుల జాడలేక పోయేసరికి తన బాధలు చెప్పుకుద్దాం అనుకున్న రైతన్నలు నిరాశతో వెను తిరిగారు. సహకార సంఘానికి సంబంధించిన ఏ అంశాలలో అవినీతి జరిగిందో,అక్రమాలకు పాల్పడ్డారు అని అనుమానాలు ఉన్నాయో సంక్షిప్తంగా పలు పత్రికలో కథనాలు వచ్చినా గుట్టు చప్పుడు కాకుండా,బాధితులైన రైతన్నలకు కనీసం ఎప్పుడు విచారణకు వస్తారో తెలియట్లేదు తెలియని పరిస్థితి నెలకొందని రైతన్నలు అంటున్నారు.జిల్లా సహకార సంఘ అధికారి నష్టపోయిన రైతులను విచారిస్తారో లేక దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్టు ఎదుర్కొంటున్న తమ గూటి పక్షులను మాత్రమే విచారించి గుట్టు చప్పుడు కాకుండా గతంలో జరిగిన విచారణ మాదిరిగానే మూటల మాటన విచారణను ముగించేస్తారో అర్థం కావట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుర్నవల్లి సొసైటీలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్న, విచారణను నీరుగారించేందుకే ఆరోగ్యం బాగోలేదని కారణంతో శనివారం వాయిదా వేశారని రైతులను అంటున్నారు.ఏది ఏమైనా ఒకే గూటి పక్షులు తమపై తాము చేసుకునే విచారణ నిష్పక్షపాతంగా జరుగుతుందా? ఒకవేళ విచారణ జరిగిన అది పారదర్శకంగా జరుగుతుందారైతులకు న్యాయం జరుగుతుందా? గతంలో విచారణ పేరుతో మూటలు మూటగట్టుకుని పోయిన అధికారి వెంట వచ్చిన మరో అధికారి విచారణకు వస్తున్నాడా?అసలు విచారణ ఎప్పుడు? విచారణ పై రైతులకు సమాచారం ఎందుకు ఇవ్వట్లేదు? రైతులకు సమాచారం ఇస్తే తమ శాఖ సిబ్బంది పాల్పడిన అవినీతి, అక్రమాలు పుట్ట బట్టబయలవుతుందని జాగ్రత్తలు తీసుకుంటున్నారా? మీడియాలో వచ్చిన కథనాలతో విచారణ ఆదేశించిన జిల్లా అధికారి మీడియా కూడా సమాచారం తెలియకుండా జాగ్రత్త పడటం వెనుక ఉన్న మతలబు ఏంటి? ఎవరికి తెలియకుండా విచారణకు వస్తే అక్రమాలపై ఎవరు ఫిర్యాదు చేస్తారు? ఎవరిని ప్రశ్నిస్తారు? ఇలా అంతుచిక్కని ప్రశ్నలు ఎన్నో ఉన్నాయని రైతులు అంటున్నారు.కర్షకుల కష్టాన్ని కాజేసిన దొంగలు దొరకాలంటే జిల్లా మంత్రులు,కలెక్టర్ గారు స్పందించి సమగ్ర విచారణ సెక్షన్ 51 ఎంక్వయిరీ జరిపించేలా ప్రయత్నం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

# స్వాతంత్ర సమరయోధులాగానే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కే ఉమర్**




**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** స్వాతంత్ర సమరయోధులకు ఇచ్చిన విధంగానే తెలంగాణ రాష్ట్రం సాధన కోసం పోరాడిన ఉద్యమకారులందరికీ పథకాలు కల్పించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కే ఉమర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకుల ఎస్కే ఉమర్ పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ఇచ్చిన విధంగానే తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులకు పెన్షన్లు, ఇంటి స్థలం ఇంటి నిర్మాణానికి నిధులు, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం, సాగు భూమిని, కల్పించాలన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కేసులు పాలై కోట్లు చుట్టూ తిరుగుకుంటూ కుటుంబాలు నష్టపోయిన ఉద్యమకారులకు, ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు, స్వాతంత్ర సమరయోధులకు ఇచ్చిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ సమరయోధులు గా గుర్తించాలన్నారు. గత కాంగ్రెస్ ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు స్వాతంత్ర పోరాట సమరయోధులను గుర్తించడం జరిగిందని నేడు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి తెలంగాణ పోరాట యోధులుగా గుర్తించి ఉద్యమకారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ మండల నాయకులు వరికూటి వెంకట్రావు, కొండపనేని సత్యనారాయణ, బద్దం వెంకన్న, బానోత్ బద్రు, గుగులోత్ కిషన్, తేజవత్ భీముడు, చిన్న, తేజ, వత్తు వీరన్న, చిరంజీవి, బద్దం వెంకటేశ్వర్లు, తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**ఖమ్మం, సూర్య బ్యూరో :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం రూరల్ మండలం, తిరుమలాయపాలెం మండలంలోని లబ్దిదారులకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అందించారు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 37మంది లబ్దిదారులకు రూ. 12,26,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలానికి చెందిన 18మంది లబ్దిదారులకు రూ. 6,04,500విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జడల నగేష్ గౌడ్, పంతులు నాయక్, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, ప్రతాపనేని రఘు, తమ్మినేని నవీన్, చల్లా కృష్ణ తదితరులున్నారు.

# విద్యార్థుల ప్రతిభకు విద్యార్థి విజ్ఞాన్ మంథన్ పరీక్షలు





**అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** విద్యార్థుల శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించేందుకు వారిలో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలను ఆవిష్కరణ వైపు ప్రోత్సహించేందుకు విద్యార్థి విజ్ఞాన్ మంథన్ పరీక్షలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పరీక్షల నిర్వహణ జిల్లా సమన్వయకర్త, మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థి విజ్ఞాన్ మంథన్ పరీక్ష కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనూ విదేశాలను నిర్వహించే అతిపెద్ద పరీక్ష వివిఎం కావటం ప్రత్యేకమని, విద్యార్థులు ఆన్లైన్ దరఖాస్తుల తర్వాత పరీక్షలు నిర్వహించామని, 100 మార్కులకు 90 నిమిషాల సమయం కేటాయించారని తెలిపారు. 6 నుండి 8 వరకు జూనియర్, 9 నుండి ఇంటర్ వరకు సీనియర్ కేటగిరిలో పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో 56 మంది విద్యార్థులు మొబైల్ అప్లికేషన్ ద్వారా ఆన్లైన్ విధానంలో పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, స్కాలర్ షిప్, నగదు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఉన్నత స్థాయిలో జరిగే పరీక్షలలో ఎర్రగుంట ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఈ పరీక్షల నిర్వహణ పాఠశాల ఉపాధ్యాయులు జి శంకర్ మహదేవన్, బాబురావు, వెంకటేశ్వరరావు, ప్రమీలారాణి, సరిత, వసంత, విజయ్ కుమార్, ఖాసిం చేశారు.

# నేడే మంత్రి పొంగులేటి కబడ్డీ..కబడ్డీ ...




కోలాహలంగా.. ప్రో కబడ్డీ ని తలపించేలా..

సింగరేణి ప్రకాశం స్టేడియం వెలుగుల్లో.. 28 29 30 తేదీలలో

రాష్ట్రస్థాయి ఆహ్వాన కబడ్డీ పోటీలు ప్రారంభం

మహిళలు 5, పురుషుల 10 జట్లు రాక

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఈ నెల 28, 29, 30 తేదీల్లో కొత్తగూడెం సింగరేణి ప్రకాశం స్టేడియం వెలుగుల్లో అత్యంత ఘనంగా నిర్వహించబడుతున్న రాష్ట్రస్థాయి మెన్ అండ్ ఉమెన్ ఆహ్వాన కబడ్డీ పోటీలు సోమవారం ఘనంగా ప్రారంభ అవుతాయని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదివారం సూర్య మేజర్ న్యూస్ తో తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగే ఈ పోటీలు పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్, భద్రాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. సోమ, మంగళ, బుధ వారాలలో మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో 10 పురుషుల జట్లు, అదేవిధంగా 5 మహిళల జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. పోటీలలో గెలుపొందిన జట్టులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి జట్టుకి ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. కొత్తగూడెం సింగరేణి ప్రకాశం స్టేడియం వేదికగా మూడు రోజులు పాటు జరిగే ఈ రాష్ట్ర స్థాయి ఆహ్వాన కమిటీ పోటీలకు రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు హాజరు అవుతారని



తెలిపారు. గతంలో ఇదే వేదికపై రాష్ట్రస్థాయి ఆహ్వాన వాలీబాల్ పోటీలను నిర్వహించామని ప్రస్తుతం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కబడ్డీ ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఈ పోటీలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. పాల్గొనే జట్టులలో సుమారు 19 మంది క్రీడాకారులు జాతీయస్థాయిలో ప్రో కబడ్డీ ఆడిన వారు ఉండడం విశేషమన్నారు. రాజకీయాలకు అతీతంగా కేవలం క్రీడలకు ప్రాముఖ్యతను కల్పిస్తూ ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించే లక్ష్యంగా ఈ రాష్ట్రస్థాయి ఆహ్వాన పోటీల ఉద్దేశమని తెలిపారు. మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఈ కబడ్డీ పోటీలకు చైర్మన్ గా చీకటి కార్తీక్, జనరల్ సెక్రెటరీగా కే .స్వాతిముత్యం వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు.

# నేడు ప్రజావాణి



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) –** కలెక్టరేట్ లో నేడు నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## బూర్గంపాడు ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** బూర్గంపాడు ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఆదివారం సారపాక లోని ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ,వెల్ఫేర్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గంలో గౌరవ సలహాదారులుగా తాళ్లూరి. శ్రీహరిబాబు ఎన్ టివి, గౌరవ అధ్యక్షులుగా కుందురు. శ్రీనివాసరెడ్డి 6టివి ,అధ్యక్షులుగా పోతిరెడ్డి. వెంకటరమిణారెడ్డి సాక్షి టివి, ప్రధాన కార్యదర్శిగా గుర్రం రవి హెచ్ఎంటీవీ, ఉపాధ్యక్షులుగా మర్రి సాంబారెడ్డి ప్రైమ్9 ఎం.వి రమణారెడ్డి రాజ్ న్యూస్ కోశాధికారిగా వినోద్ నాయక్ 99 టివి సహాయ కార్యదర్శిగా మారం. తిరుమలరెడ్డి ప్రింట్ మీడియా ఆర్గనైజేషన్ సెక్రటరీగా కోటా రమేష్, కార్యవర్గ సభ్యులుగా ఆవుల వెంకటరెడ్డి, వాసు, యుగంధర్ రెడ్డి, క్రాంతి కుమార్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు.

# పాలకులు మారినా మారని ఇల్లందు తలరాత

సీపీఎం జిల్లా నేత అబ్దుల్ నబీ.



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** అనాదిగా ఇల్లందు కు అన్యాయం జరుగుతూనే ఉందని, పాలకులు మారిన ఇల్లందు తలరాత మారడం లేదని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబి అన్నారు. సీపీఎం పార్టీ మండల కమిటీ ఆలేటీ కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,ఖమ్మంజిల్లా నుండి నేటి తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటు వరకూ ఇల్లందు కు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. ఇల్లందు కన్నా చిన్న మండలాలు ములుగు,వికారాబాద్,వనపర్తి, భూపాల పల్లి లాంటి మండలాలు, గ్రామ పంచాయతీ కేంద్రాలు నేడు జిల్లాలు గా ఏర్పడ్డాయి కానీ ఇల్లందు మున్సిపాలిటీ గా ఉండి జిల్లా కాదు కదా కనీసం రెవెన్యూ డివిజన్ గా మార్చలేదన్నారు. కనీసం లక్ష పైగా ఓట్లు, జనాభా ఉన్న పెద్ద మండలం కనీసం కొమరారం,బోడు, సుదిమళ్ళ మండలాలు గా కూడా పెంచలేదన్నారు. చిన్న మండలం గా వున్న గుండాల మండలాన్ని రెండు మండలాలు చేశారని,ఈ సమస్య పై బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు ఇల్లందు లో రాజకీయ పార్టీలు అఖిల పక్షం గా ఏర్పడి ఉవ్వెత్తున ఉద్యమం చేసిన సమయంలో నాడు ప్రతిపక్ష నాయకులు గా ఉన్న నేటి పాలకులు ఇల్లందు ను రెవెన్యూ డివిజన్ గా చేసి కొత్త మండలాల ఏర్పాటు చేస్తామని హామీలిచ్చి అధికారం లోకి వచ్చారన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం లో ఇల్లందు కు మొండి చేయి చూపారన్నారు. ఇల్లందు ఊసే లేదన్నారు. ఒక నాడు సింగరేణి బొగ్గు గనుల తో కళకళలాడిన ఇల్లందు నేడు అన్నీ పోయి వెలవెల బోతున్నదన్నారు. ఇప్పటికైనా పాలకులు దృష్టి సారించి ఇల్లందు రెవిన్యూ డివిజన్ చేసి కొత్త మండలాలు ఏర్పాటు,సీతారామ ప్రాజెక్టు ను పాత పద్ధతిలో నిర్వహించడం ద్వారా ఇల్లందు కు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తాళ్లూరి కృష్ణ మన్యం మోహన్ రావు, రాము,లక్ష్మీ, సర్వన్, ఖాదర్, వెంకటేశ్వర్లు, తది తరులు పాల్గొన్నారు.

## నేడు క్యాంప్ కార్యాలయంలో పొంగులేటి జన్మదిన వేడుకలు

దొడ్డ డానియల్ , గాలిపల్లి స్వరూప.



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించనున్నామని ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డేనియల్, టౌన్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, మేకల శ్యామ్,అవునూరి గణేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పట్టణ కమిటీ సభ్యులు, 24 వార్డుల ఇన్చార్జీలు,ఐఎన్టీయూసీ నాయకులు,ఎన్ఐఎస్యు నాయకులు,మహిళలు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు,యూత్, తెలంగాణ ఉద్యమకారులు, వివిధ కుల సంఘాల నేతలు, కోరం, పొంగులేటి అభిమాన నేతలు అందరూ తప్పకుండా హాజరుకావాలని వారు కోరారు.

# గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యుత్, పారిశుధ్యం చేపట్టండి

దీపావళి పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగించొద్దు

స్మశానవాటికలో పారిశుధ్యం, విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేయండి

మున్సిపల్, గ్రామపంచాయతి శాఖల అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** దీపావళి పండుగ పర్వదినంగా కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, గ్రామాలను విద్యుత్ సౌకర్యంతోపాటు పారిశుద్ధ్య నిర్వహణ విస్తృతంగా చేపట్టణాలని, స్మశానవాటికలో పారిశుద్ధ్యం, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం మున్సిపల్, గ్రామపంచాయతి, అగ్నిమాపక శాఖా అధికారులకు ఫోన్ ద్వారా తగు సూచనలు చేశారు. ప్రతి బస్తీలో, గ్రామంలో మరమ్మతులకు గురైన విద్యుత్ దీపాలను గుర్తించి తక్షణమే పునరుద్ధరణ చేపట్టణాలని, కొత్తగూడెం, మున్సిపల్ ప్రధాన రహదారిలో విద్యుత్ దీపాలు, సెంటర్ లైటింగ్ విధానాన్ని సరిచేయాలని, ప్రధాన రహదారిలో గ్రామాల్లో విద్యుత్ దీపాలను సరిచేయాలని, గామాల్లో, విధుల్లో విద్యుత్తుతోపాటు, పారిశుధ్యం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా మృతుల కుటుంబాలు పెద్దల పండుగ నిర్వహించుకునేందుకు వందలాదిగా స్మశానవాటికలు వెళతారని, స్మశానవాటికలు శుభ్రం చేసి విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేయాలని సూచించారు. అగ్నిమాపక అధికారులు ప్రమాదాల నివారణకు అప్రమొత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగిన ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

## సంఘాలలో పనిచేసె ప్రతి ఉద్యోగికి యూనియన్ అండంగా ఉంటుంది

లంకా నర్సింహా రావు



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** సహకార సంఘాలలో పనిచేసె ప్రతి ఉద్యోగికి యూనియన్ అన్ని రకాలుగా అండంగా ఉంటుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు లంకా నర్సింహరావు పేర్కొన్నారు. ఆదివారం కొత్తగూడెం సహకార సంఘ కార్యాలయంలో జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ కార్యవర్గ సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సమావేశంలో లంకా మాట్లడూతు ధాన్యం సేకరణ, కేంద్రాల నిర్వహణాలో సంఘ సిబ్బంది ఏదుర్కోంటున్న ఇబ్బందులను జిల్లా అధికారులకు తెలియజేస్తూ, వాటిని పరిష్కరించటనాకి యూనియన్ ముందుంజలో ఉంటుందని తెలియజేసారు. సహకార సంఘాల అభివృద్ధికి ఉద్యోగుల యూనియన్ తరుపున పూర్తి సహకారం అందిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సహకార సంఘాల సెక్రెటరీ, సిబ్బంది పాల్గోన్నారు.

సూర్య
www.suryaa.com

సోమవారం 28, అక్టోబర్ 2024

## 5 గురు కానిస్టేబుల పై సస్పెన్షన్ వేటుని ఎత్తివేయాలి

### బెటాలియన్ కమాండెంట్ కు వినతి పత్రం అందజేత






**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని చాతకొండలో ఆరవ బెటాలియన్ పోలీసులు, కుటుంబ సభ్యులు ఇటీవల చేపట్టిన నిరసన ర్యాలీలో పాల్గొన్న 5 గురు కానిస్టేబుల పై సస్పెన్షన్ వేటు వేశారు.ఈ క్రమంలో సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసనగా చాతకొండ 6వ బెటాలియన్ ఎదుట బెటాలియన్ పోలీసులు ఆదివారం ధర్నా చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నిరసనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 39 మంది పై సస్పెన్సన్ వేటుని ఎత్తివేయాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా 9,900 మంది పని చేస్తున్న పోలీసు బెటాలియన్ పోలీసులు స్వచ్ఛదంగా రాజీనామా చేస్తామని, తమ వెనుక ఏ రాజకీయ పార్టీ అండ దండ లేదని, ఎక్ పోలీస్– ఎక్ స్టేట్‌ల విధులు నిర్వహిస్తామన్నారు. బ్రిటిష్ కాలం నాటి విధి విధానాలను తొలగించి,నూతన విధానాన్నిహఅమలుహచేయాలని డిమాండ్ చేసారు. అనంతరం సస్పెన్షన్ అయినా వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆరో బెటాలియన్ కమాండెంట్ కు కానిస్టేబుళ్లు వినతి పత్రం అందజేశారు.

## ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు జయప్రదం చెయ్యండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ వేడుకలు జిల్లా మొత్తం ఘనంగా జరపాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా విజ్ఞప్తి చేశారు.ఆదివారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు కంచెర్ల జమలయ్య అధ్యకతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న సాబీర్ పాషా మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిన చరిత్ర ఘనమైనదన్నారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏఐటీయూసీ కార్మికులు కు అనేక సంక్షేమ చట్టాలు,హక్కులు, సాధించిన ఏఐటీయూసీ 104 ఏళ్ళు పూర్తి చేసుకొని 105 ఏళ్ల ఆవిర్భావ వేడుకలకు సిద్ధం అవుతుందని జిల్లా మొత్తం అన్ని కార్మిక అడ్డలు వద్ద జెండా ఆవిష్కరణలు చెయ్యాలని కార్యకర్తలు కు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కడారి వెంకటేశ్వర్లు, ఆర్ లక్ష్మి నారాయణ, సలిగంటి శ్రీనివాస్, వట్టికొండ మల్లికార్జుజన రావు, యూసుఫ్, గోనే మణి, విజయ లక్ష్మి, వి మల్లికార్జన్, తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి ఆన్లైన్ సర్వీసెస్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలో ఆన్లైన్ సర్వీసెస్ సొసైటీ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సొసైటీ అధ్యక్షుడిగా తోటకూరి సందీప్ కుమార్ (టేకులపల్లి), ఉపాధ్యక్షుడిగా కటకోజుల సురేష్ (టేకులపల్లి), కార్యదర్శిగా అన్నారపు సుధీర్ (బోడు), జాయింట్ సెక్రటరీగా పాలిత్య జుమ్మిలాల్ , కోశాధికారిగా రాయల కోశోర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మాలోత్ సంతోష్, ధరావత్ సాయి కృష్ణ, ధారావత్ దేవేందర్, బానోత్ వినోద్ కుమార్, సలహాదారులుగా కేసా వేణుగోపాలరావు, లీగల్ అడ్వైజర్ గా వెళ్ళదండి రామకృష్ణను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా ఐఎన్‌టియూసి 327 యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** విద్యుత్ ఉద్యోగుల యూనియన్ ఐఎన్‌టియూసి 327 ఆవిర్భవించి 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాల్వంచ కేటీపీయస్ 327 యూనియన్ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జెన్కో సెక్రటరీ అబ్దుల్ మజీద్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో ఐఎన్ టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ జలీల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సంఘటిత రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక రకాలైన సమస్యలను పరిష్కరించుటలో ఐఎన్‌టియూసి ముందుంటుందని గుర్తు చేశారు. ముఖ్యంగా విద్యుత్ రంగంలో కార్మికుల సంక్షేమం కోసం యూనియన్ నిర్వహించిన పాత్రను విశదీకరించారు. మజీద్ మాట్లాడుతూ ఆర్టిజన్ల సమస్యను పరిష్కరించుటలో అన్ని యూనియన్లు కలుపుకొని వెల్లవలసిన తీరును వివరించారు.అదేవిధంగా 327 యూనియన్ స్టేట్ సెక్రటరీ జనరల్ ఇనగాల శ్రీధర్ ఆర్టిజన్ల సమస్యలపై ఈ.పీ.యఫ్.,టూ జీ.పీయఫ్ ,ఓ అండ్ యమ్ పోస్టులో శాంక్షన్ గురించి అనునిత్యం ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారనే విషయాన్ని గుర్తుచేసారు. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు.వేరే యూనియన్ల నుండి ఆర్టిజన్ కార్మికుడు పోసారపు శ్రీనివాసరావు,ఓ అండ్ యమ్ నుండి గోపయ్యలు ఐఎన్‌టియూసి యూనియన్ లో జాయిన్ అయ్యారు. మజీద్ యూనియన్ కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడిషినల్ జనరల్ సెక్రటరీ కరుణాకర్ రెడ్డి, ఏడవ దశ అధ్యక్ష కార్యదర్శులు భిక్షపతి, లక్ష్మణరావు, ఐదు దశ రీజినల్ అధ్యక్షుడు డోలి శ్రీనివాసరావు, ఎన్ పిడిసిఎల్ కంపెని జాయింట్ సెక్రటరీ శివరంజని, ఎన్ పిడిసిఎల్ జిల్లా రీజినల్ సెక్రటరీ రాజేష్, సొసైటీ డైరెక్టర్ ఆకుల రమణ, ఐఎన్‌టియూసిపాల్వంచ పట్టణ ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావు, ముఖ్య నాయకులు షఫుల్లాఖాన్, హరి రమేష్, బాబు మియా, ప్రదీప్, శ్రావణ్, లక్ష్మి నారాయణ, రాం ప్రసాద్, బూర్గుల విజయ్ భాస్కర్, రాం కిరణ్, కర్లకంటి జాని తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయండి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం విజ్ఞప్తి




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )–** తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం విజ్ఞప్తి చేసింది.టియూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా"చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఆదివారం పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ మంజూర్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టి యూ ఎఫ్ యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ మసూద్ మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షలు, రూ.25000 పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో 25% వాటా కల్పించాలని, ఉద్యమ కళాకారులను సాంస్కృతిక కళాశారథిలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని, ఉద్యమకారుల కుటుంబాలకు ఉచిత వైద్యం, విద్య, రవాణా సౌకర్యం కల్పించాలని, ఇందిరమ్మ కమిటీలలో ఉద్యమకారులకు స్థానం కల్పించాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి రూ 10 వేల కోట్లతో బడ్జెట్లో ప్రవేశపెట్టాలని, తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించి గౌరవించుతూ గుర్తింపు కార్డును ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఉద్యమ నాయకుడైన కేసీఆర్ ఉద్యమకారులను పట్టించుకోకపోవడం వల్లనే నేడు అధికారాన్ని కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ జిల్లా కార్యదర్శి ఇజ్జగాని రవి గౌడ్,స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు కేసరి రవీందర్ స్వేరో, ఉద్యమ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పప్పు సుబ్బారావు, శ్రీపాద సత్యనారాయణ, బొల్లం భాస్కర్, గొడ్ల మోహన్రావు, ఎస్‌డి సమి, నాగేశ్వరరావు, కట్ట అయిలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల కంచుకోటలో కమలాన్ని ఆదరిస్తున్న ప్రజలు





### అభివృద్ధి మోడీ ప్రభుత్వంతోనే సాధ్యం

### బీజేపీ జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)–** తెలంగాణ లోని ఏజెన్సీ ప్రాంతాలలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా కొనసాగితున్నదని , ప్రజల నుండి అద్భుతమైన స్పందన వస్తున్నదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా సభ్యత్వ నమోదు ఇంఛార్జి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వాలు ప్రజలకు హామీలు ఇవ్వడమే కానీ నెరవేర్చడం లో విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది కాబట్టే ప్రజలు సరైన బుద్ధి చెప్పారని, భవిష్యత్‌లో కూడా తెలంగాణాలో బీఆర్ఎస్ కి స్థానం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చి నెరవేర్చడం లో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. దేశ అభివృద్ధి,వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని అన్నారు. దేశ అభివృద్ధి విషయంలో 2047వ సంవత్సరం వరకు మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా అందరూ బీజేపీలో సభ్యులుగా చేరి,వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు అవ్వండని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అనేక రకాల వర్గాల ప్రజలు బీజేపీలో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు,వరంగల్ జాన్ ఇన్చార్జి గిలి మధుసూదన్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ మాజీ కన్వీనర్ నాల్ల సోమ సుందర్,ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి గోపి,రాజేష్,కంభం పటి పుల్లారావు, హంటర్ సతీష్, రజత్ కోరి, శివం, సంతు, పవన్, రామ్ చందర్ నాయక్, భూక్యా శ్రీనివాస్, బి.శ్రీనివాస్, స్వప్న పాల్గొన్నారు.

# సమిష్టిగా పని చేద్దాం .. అత్యధిక సభ్యత్వాలు చేద్దాం ..





బీజేపీ జిల్లా అధ్యక్షులు కే వి రంగాకిరణ్

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** సమిష్టిగా పని చేయాలని, అత్యధిక సభ్యత్వాలు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు కే వి రంగాకిరణ్ మండల అధ్యక్షులకు, ముఖ్య నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయం లో సభ్యత్వ నమోదు –2024 కార్యక్రమంకు సంబంధించి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగాకిరణ్ మాట్లాడుతు భద్రాద్రి జిల్లాలో బీజేపీ సభ్యత్వాలకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. మిగిలిన రాజకీయ పార్టీ ల లాగ రకరకాల ఆశలు చూపి సభ్యత్వ నమోదు బీజేపీ పార్టీ చెయ్యదన్నారు. ఈ దేశం లో నరేంద్ర మోడీ అన్ని రాష్ట్రాల్లో పార్టీ లకు అతీతంగా ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నారని, మోడీ ని ప్రపంచమే మెచ్చుకుంటుందన్నారు. సభ్యత్వ నమోదు లో పూర్తి ఏజెన్సీ, అడవి ప్రాంతం జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో అనుకున్న స్థాయి లో పార్టీ సభ్యత్వ నమోదు కావడం వెనుక బీజేపీ పార్టీ నాయకుల కార్యకర్తల సమిష్టి కృషి ఉందన్నారు. ముఖ్యంగా ఇతర పార్టీ ల ఒత్తిడి బెదిరింపుల ను సైతం లెక్క చెయ్యకుండా పార్టీ సభ్యత్వ నమోదు లో పాల్గొంటున్న మండల అధ్యక్షులకు, ముఖ్య నాయకులకు అభినందనలు తెలిపారు. ఏ పార్టీ లో లేని విధంగా ఒక్క బీజేపీ పార్టీ లో మాత్రమే కార్యకర్త ల కు అత్యున్నత పదవులు ఇచ్చే పార్టీ బీజేపీ అని అన్నారు. అదేవిధంగా పార్టీ లో ప్రతి నాయకుడు కనీసం వంద సాధారణ సభ్యత్వాలు పై చిలుకు చెయ్యాలని వంద సాధారణ సభ్యత్వాలు చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ క్రియాశీల సభ్యత్వం వస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు,కో కన్వీనర్ లు కొలికపోగు ముసలయ్య, బైరి నిర్మల, సభ్యత్వ మానిటరింగ్ కమిటీ సభ్యులు కుంజా ధర్మ, కొదమసింహ పాండురంగ చార్యులు, ఓబీసీ జిల్లా మాజీ అధ్యక్షులు ఆకుల నాగేశ్వరావుగౌడ్ ,గొట్టిపోళ్ల శ్రీనివాస్ (అశ్వారావు పేట కన్వీనర్) జిల్లా కార్యదర్శి నోముల రమేష్,గొడుగు శ్రీధర్ (కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు),భూక్యా రాజేష్ నాయక్ (సుజాత నగర్ మండల అధ్యక్షులు),మాలోత్ గాంధీ(లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు ),పోలోజు క్రాంతి (పాల్వంచ మండల అధ్యక్షులు),బండారి చందు(అశ్వారావు పేట మండల అధ్యక్షులు)గుగులోత్ శంకర్ (ములకలపల్లి మండల అధ్యక్షులు),బాలకిరణ్ (అన్నపరెడ్డి పల్లి మండల అధ్యక్షులు,బడే రమేష్ (చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి),మాదారపు లక్ష్మణ్ (పాల్వంచ పట్టణ ప్రధాన కార్యదర్శి),రంగు లక్ష్మణ్ (చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి),మాలోత్ ప్రశాంత్(గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి),భూక్యా రాంపండు (చంద్రుగొండ మండల ప్రధాన కార్యదర్శి )బానోత్ రాజేష్,ఇంద్ర సేన నాయక్,రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సర్వరోగ నివారణికి ఉదయం నడికే ముఖ్యం







మానసిక ప్రశాంతతకు.. రోజంతా ఉత్సాహానికి, బరువు తగ్గడానికి..

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** బరువు తగ్గడానికి, ఉత్సాహానికి, మానసిక ప్రశాంతతకు నడకే ముఖ్యమని తెలుసుకున్న 80 సంవత్సరాల కాకి యాదగిరి, 76 సంవత్సరాల వంగపండ్ల రాజయ్య, 75 ఏండ్ల సోమశేఖర్ ప్రతిరోజు జెకె సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో వాకింగ్ చేయడం,వ్యాయామాలు చేయడంతొ ఎంతోమందికి వారు స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఇల్లందు సింగరేణి గ్రౌండ్ వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రముఖ అడ్వకేట్ దంతాల ఆనంద్ పేర్కొన్నారు. 69,70 ఏళ్ల వారు ఎంతో మంది హుషారుగా గ్రౌండ్లో నడుస్తా ఉంటే తమకు ఆశ్చర్యం కలుగుతుందని పలువురు వాకర్స్ పేర్కొంటున్నారు. ఈ యాంత్రిక జీవితంలో ఉన్నవారు కానీ, విశ్రాంతి తీసుకుంటున్న వారు కానీ వారి మానసిక ప్రశాంతతకు, రోజంతా ఉత్సాహానికి, బరువు తగ్గడానికి ఆరోగ్యానికి ఆయుష్షుకు, రోగ నివారణకు సర్వరోగ నివారిణిగా సూర్యాస్తయం ముందు ఉదయం నడకే శిరోధారిగా నేడు కనబడుతుందని వ్యాయామ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిత్యం వాకింగ్, యోగ చేయడంతోనే ఎంతో ఉత్సాహంగా దేశాన్ని పరిపాలిస్తూ ప్రపంచ పటంలో దేశాన్ని నిలబెడుతున్నాడు. ఇది కేవలం వాకింగ్ యోగ తోనే సాధ్యమని నిరూపించాడు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. ఇకపోతే వయసులో ఉన్నవారు బక్కగానే ఉన్నాను కదా అని భావించేవారు సైతం నడక లేక పోతె మానసిక ప్రశాంతతకు దూరమై అనారోగ్య బారిన పడవలసి వస్తుందనేది నేటి సత్యం గా కనబడుతోంది. మనుషులమైన మనకు ఏ విధమైన శరీరంలో ఇబ్బంది కలిగిన ఆసుపత్రికి వెళ్తుంటాము. అక్కడ డాక్టర్ వాకింగ్ వెళ్తున్నావా అని అడిగే ప్రశ్న అది. కనుక ఎన్ని మందులు వాడినా ఎంత ఖర్చుపెట్టినా ఎన్ని ఆస్పత్రుల చుట్టూతిరిగిన చివరికి నడిస్తేనే ఆరోగ్యం కుదుటపడుతుందనేది వాస్తవం. ఏమాత్రం లావుగా ఉన్నా కచ్చితంగా నడవాల్సిందే. రోజు మూడు పూటలు ఎలాగైతే నిత్యం తింటామో అలాగే కనీసం ఉదయం ఒకసారి రాత్రి అన్నం తిన్నాక మరొకసారి నడిస్తే తిన్నది బర్నై ఆరోగ్యానికి డొక ఉండదని నిపుణులు పేర్కొంటున్నారు. నిత్యం మనం చేసే పనులలో మనసంతా ఎంతో చిరాకుతో నిండి ఉంటుంది. నిత్యం మన యాంత్రిక జీవన శైలి కారణంగా బీపీ,షుగర్, ఉబకాయం, హార్ట్ ఎటాక్, పక్షవాతం,క్యాన్సర్ వంటి వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఉన్నట్టు నిపుణులు పేర్కొంటున్నారు. ఇందుకు కారణం శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిడి, ఒక పద్ధతిలేని ఆహారపు అలవాట్లను పాటించడం పౌష్టికాహారం తీసుకోకపోవడం వళ్ళ అనారోగ్య సమస్యలు పెరిగి ఆస్పత్రి పాలవుతున్నామని ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టం చేస్తుంది. ఎక్కువ ఆహారం తీసుకోవడంతొ కావలసిన ఆహారాన్ని శరీరం తీసుకొని మిగిలిన ఆహారాన్ని కొవ్వుగా మార్చి శరీరంలో నిల్వ ఉండిపోతుంది. దీంతో ఉబకాయం బారిన పడటం, ఏ పని చేయాలనిపించకపోవడం, బద్దకంగా ఉండడం, కోపం చిరాకు పడటం జరుగుతుంటుంది. అందుకునే కావాల్సిన మోతాదులోనే ఆహారం తీసుకొని ప్రతిరోజు కనీసం ఒక గంట లేక అర్ధగంట నడవాల్సి ఉంటుంది.నడవడమే ఎక్సర్ సైజ్ చేయడమే కాకుండా వారానికి మూడు నాలుగు సార్లు బరువులు ఎత్తడం కూడా చేయాలని దీంతో కండరాల వృద్ధికి సంబంధించిన వ్యాయామం చేయాలని నిపుణులు పేర్కొంటున్నారు. 16 గంటల ఉపవాసం 8 గంటల ఆహారం దీనినే ఇంటర్మీడియట్ ఫాస్టింగ్ అని అంటారని ఈ విధంగా చేస్తే కొవ్వు కరిగి బరువు తగ్గుతారని పలువురు వ్యాయామ నిపుణులు సైతం పేర్కొంటున్నారు. రోజులోని 24 గంటలలో 16 గంటల ఉపవాసంగా ఉండి 8 గంటల మాత్రమే ఆహారం తీసుకోవాలని ఆ 8 గంటల్లో నాలుగైదు సార్లు తినొచ్చని నిపుణులు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు తినడం ప్రారంభిస్తే సాయంత్రం 6 గంటలకు ఆపేయాలని, మళ్లీ మర్నాడు ఉదయం పదిగంటలకు వరకు ఏమి తినొద్దని మధ్యలో ఆకలైతే మంచినీళ్లు, కొబ్బరి నీళ్ళు, నిమ్మరసం,బ్లాక్ టీ, బ్లాక్ కాఫీ తాగొచ్చని నిపుణులు తెలుపుతున్నారు. ఈ విధానం పాటిస్తే జీర్ణ కోశంలో మంచి బ్యాక్టీరియా పెరిగి జీవక్రియ మెరుగవుతుందని కొవ్వు కరిగి బరువు తగ్గుతారని నిపుణులు తెలుపుతున్నారు. ఆరోగ్యం ఆయుష్షు, చలాకీగా ఉండటం, కావాలనుకునేవారు ఆరోగ్యరీత్యా కనీసం నడక పాటించక తప్పదని ఆశిద్దాం.

# పత్తికి రూ 10 వేల గిట్టుబాటు ధర ప్రకటించాలి

సిపిఎంమండల కమిటీ సభ్యులు చందర్ రావు డిమాండ్



**జూ ల ా ం ొ ు ఎ ా డ ొ ు , సూర్య(మేజర్‌న్యూస్) –** పత్తికి రూ 10 వేలు గిట్టుబాటు ధర ప్రకటించాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు వల్ల మల్ల చందర్ రావు డిమాండ్ చేసారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు వేల ఎకరాల విస్తీరణంలో పత్తి ప్రధాన పంటగా సాగు చేస్తుంటారని, ప్రతి సంవత్సరం గిట్టుబాటు ధర లభించక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారన్నారు. ప్రకృతి వైపరిత్యాలు సంభవించి పంటలు నష్టపోవడం, ప్రభుత్వం నుండి మద్దతు ధర లభించక రైతులు నష్టపోతున్నారని తెలిపారు. వచ్చిన పంటను విక్రయించడానికి మార్కెట్ కు వస్తే దళారుల చేతుల్లో మోసపోయి రైతులు అప్పుల పాలు అవుతున్నారన్నారు. మార్కెట్ లో పంటను అమ్ముకోవడానికి వచ్చిన రైతులకు తేమ శాతం పేరుతొ ప్రభుత్వ ధరకు వెయ్యి నుండి పదిహేను వందల రూపాయల తేడాతో కొనుగోలు చేస్తూ రైతుల కష్టాన్ని, సొమ్మును దళారులు దండు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రైతుల కష్టాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసాను రైతులకు, కౌలు రైతులకు అందేలా ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని కోరారు.

# కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచండి -టియుసిఐ.




**టేకులపల్లి, సూర్య ( వే ం జ ర్ న్యూ స్ ) –** కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఏరియాలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని టియుసిఐ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, పాయం వెంకన్నలు సింగరేణి యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కె ఓసి ప్రాజెక్ట్ పిఓ కార్యాలయం ఆవరణలో కాంట్రాక్ట్ కార్మికుల మాస్టర్ అడ్డా వద్ద జరిగిన సమావేశంలో, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియు సిఐ, యూనియన్ అనుబంధ సంస్థ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు 2017లో పెంచారని, ఏడు సంవత్సరాల కాలంలో కార్మికుల జీతాలు పెంచలేదన్నారు. పది సంవత్సరాలు పరిపాలన చేసిన కేసీఆర్ అన్ని రకాల కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచి, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులేరని అబద్ధాలు మాట్లాడిన కెసిఆర్‌కు సింగరేణిలో తగిన గుణపాఠం కాంట్రాక్టు కార్మికులు చెప్పారన్నారు. ప్రజా పాలన అందిస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కాలం కావస్తుందని, కాంట్రాక్ట్ కార్మికులందరుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేతనాలు పెంచుతారని గంపెడాశతో ఎదురుచూస్తున్నారని, కాలయాపన చేయకుండా వెంటనే సింగరేణిలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. 2012 నవంబర్ లో 8వ వేతన ఒప్పందం చర్చల్లో, కోల్ ఇండియా వేతన ఒప్పందం హైపవర్ కమిటీ వేతనాలైనా, జీవో నెంబర్ 22 కు గెజిట్ చేసి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల. సుందర్, ధ్రువ కుమార్ యాకూబ్ పాషా, సైదులు, వేణు, రామ్ కుమార్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బాలు, నరేష్, రవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

# పాముకాటుకు గురైన యువతి



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** వ్యవసాయ పనులు చేస్తున్న యువతిని పాము కరిచిన ఘటన ఆదివారం మండల పరిధిలో జరిగింది. గ్రామస్తులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... తిప్పనపల్లి పంచాయతీ మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన సయ్యద్ వలి కుమార్తె సయ్యద్ వహీదా గ్రామస్తులతో కలిసి వ్యవసాయ పనుల కోసం ఆటోలో వెంకటియా తండా గ్రామానికి వెళ్ళింది. వ్యవసాయ పనుల్లో భాగంగా పత్తి చేనులో పత్తి తీస్తుండగా పాము ప్రమాదవశాత్తు యువతి వహీదా కాలుపై కాటు వేసింది. గ్రామస్తుల సమాచారం మేరకు 108 వాహనంలో చంద్రుగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందజేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ యువతి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.




# వేడుక చే(చూ)ద్దాం రండి..!

**నేడు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టినరోజులి**

**ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలకు పిలుపు**

**సర్వం సిద్ధం చేసిన శీనన్న అభిమానులు**

**రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో హెరీరెత్తించేందుకు రెడీ**

**వేడుకల వివరాలను వెల్లడించిన తుంబూరు దయాకర్ రెడ్డి**



**ఖమ్మం, సూర్య బ్యూరో :** ఉమ్మడి ఖమ్మంజిల్లా ముద్దుబిడ్డ... లెజండరీ లీడర్ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నేడు నిర్వహించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఊరువాడా సిద్ధం అయ్యింది. కాంగ్రెస్ నేతలు, పొంగులేటి అభిమానులు సేవా కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో ఉమ్మడి జిల్లాను హెరెత్తించేందుకు రెడీ అయ్యారు. భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, హెరీర్డింగ్లను పురవీధుల్లో ఇప్పటికే ఏర్పాటు చేశారు. కాగా ఈ వేడుకలకు సంబంధించిన వివరాలను క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు. ఉదయం 09.00గంటలకు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై ఖమ్మం ప్రధాన ప్రభుత్వాస్పత్రి వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం ఉ ంటుందన్నారు. ఉదయం 10.30గంటలకు దానవాయిగూడెం, రామన్నపేట కాలనీల్లో రక్తదాన శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. 11.00గంటలకు ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్రోడ్ లో రక్తదాన శిబిరం, 11.30గంటలకు కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరం, మధ్యాహ్నాం 12.30గంటలకు ఖమ్మంలోని జీవనసంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్లో అన్నదాన కార్యక్రమాలు ఉ ంటాయన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు శీనన్న జన్మదిన వేడుకల సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. రాత్రి 08.00గంటలకు ముదిగొండ వెంకటాపురంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఇవేకాక ఇంకా అనేక ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని పొంగులేటి శీనన్న అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలం దరూ ఆయా ప్రాంతాల్లో జరిగే వేడుకలు, సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులవ్వాలని దయాకర్ రెడ్డి కోరారు.

# పొంగులేటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## -రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయండి

## -సర్పంచ్ ల సంఘం మండల మాజీ ఉపాధ్యక్షురాలు పుల్లమ్మ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని సర్పంచ్ ల సంఘం మండల మాజీ ఉపాధ్యక్షురాలు పెంటమళ్ల పుల్లమ్మ సూచించారు. మండలం లోని కోనాయిగూడెం లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడు తూ...ఈ నెల 28 న జరిగే మంత్రి పొంగులేటి వేడుకలను అంగ రంగ వైభవంగా నిర్వహిం చేందుకు అభిమానులు సిద్ధం కావాలని సూచించారు. కూసుమంచి క్యాంపు కార్యాయ లంలో జరిగే మెగా రక్తదాన శిబిరం ను విజయ వంతం చేసేందుకు అధిక సంఖ్యలో తరలి రావాలని సూచిం చారు. పలు గ్రామా లలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను వేడుక గా నిర్వహిం చేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు ప్రతీ ఒక్కరూ పండుగ వేడుక కు భారీగా తరలిరావాలని సూచిం చారు.ఈ విలేకర్ల సమావేశంలో మాజీ సర్పంచ్ తురక పాపయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొచ్చర్ల శ్రీనివాస రావు, ఆలేరు డివిజన్ నాయకులు పాకనాటి కన్నారెడ్డి,గ్రామ మాజీ ఉపసర్పంచ్ వడ్లమూడి నరస య్య,క ొమ్మినేని విజయబాబు,మేకల అర్జున్, పాతనాటి సంగీత, పి.మాధవి, బిందె నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# విద్యార్థినికి 'భాగం సేవా ఫౌండేషన్' ఆర్థిక సహాయం

## -రానున్న రోజుల్లో భాగం సేవా ఫౌండేషన్ ద్వారా మరెన్నెన్నో కార్యక్రమాలు

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



విద్యలో రాణిస్తూ తమ ప్రతిభ పాటవాలను చూపుతున్న విద్యార్థిని, విద్యార్థులకు భాగం సేవా ఫౌండేషన్ ద్వారా సంస్థ వ్యవస్థాపకులు ఎన్ఆర్ఐ భాగం రాకేష్ నగదు ప్రోత్సాహకాలను అందిస్తున్న విషయం విధేయతమే. ఆదివారం ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండల పరిధిలోని కాకరవాయి గ్రామానికి చెందిన లంక జ్యోతి ఇంటర్మీడియట్ లో తన ప్రతిభను చాటుతూ మరోవైపు ఇంటి పనుల్లో తన తల్లికి తోడ్పడుతూ ఇంటర్ ప్రథమ పరీక్షా ఫలితాలలో 470 మార్కులకు గాను 463 మార్కుల ు సాధించింది. మిత్రుల ద్వారా జ్యోతి విద్యా ప్రతిభాపా ట వాలను తెలుసుకున్న భాగం రాకేష్ విద్యార్థిని జ్యోతిని అభినందిస్తూ ప్రోత్సాహకంగా పదివేల రూపాయలను వితరణగా అందించారు. విద్య తో ఉన్నత శిఖరాలను అధిరోహించుటకు దృఢ సం కల్పం, క్రమ శిక్షణ, పట్టుదలతో లక్ష్యసాధన వైపు విద్యార్థినీ, విద్యార్థులు అడుగులు వేస్తూ ముందుకు సాగాలన్నారు. చదువులలో ఉత్తీర్ణత సాధించే నిరు ేద, పేద విద్యార్థినివిద్యార్థులకు భాగం సేవా ఫౌం డేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందనితెలిపారు. చద ువుకునే విద్యార్థిని విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటే భాగం సేవా ఫౌండేషన్ తమ సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందించడంలోముందుంటామన్నారు. రాను న్న రోజుల్లో తమ సేవ ఫౌండేషన్ ద్వారా మరెన్నెన్నో కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థిని జ్యోతికి నగదు ప్రోత్సాహకాన్ని అందించిన భాగం సేవా ఫౌండేషన్ సభ్యులకు జ్యోతి కుటుంబ సభ్యులుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

## -పివిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం పెనుబల్లి మండ లంలో వివిఎం బంజర్ గ్రామం లో ఏర్పాటు చేశారు. ఈ మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పొంగులేటి స్వరా జ్యం రాఘవ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిఎం బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి పెనుబల్లి మండల పరిసర ప్రాంతాల ప్రజలు సుమారు 425 మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు, ఎముకలు, నరాలు సంబంధించిన రుగ్మతలకు ఖమ్మం కిమ్స్ వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు. అధిక ఖర్చులతో కూడిన పరీక్షలను ఉచితంగా నిర్వహించి సంబంధిత ఉచితంగా మందులు పంపిణీ చేసిన ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ వైద్య సిబ్బంది మారుమూల గ్రామ ప్రజలకు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ మేనేజ్మెంట్ భీమ్ రెడ్డి బాబు రెడ్డి, చావ శివరామకృష్ణ, వైద్యం సిబ్బంది , కిమ్స్ హాస్పటల్ స్టాఫ్, మార్కెటింగ్ మేనేజర్ వెంకటేశ్వరరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

## -టిడిపి ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



రైతుల పండించిన పత్తి పంటకు ప్రభుత్వం సరైన గిటు ్టబాటు ధర కల్పించాలని టిడిపి పార్లమెంట్ నియోజ కవర్గ ఉపా ధ్యక్షులు కొండబాల కరుణాకర్ టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారా వు డిమాండ్ చేశారు. మండలం లోని కామేపల్లి గ్రామం లోని అజ్మీరా శంకర్ పత్తి చేను వారు ఆదివారం పరిశీలించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటకు సరైన గిట్టుబాటు ధర రావడం లేదని వారు అన్నారు. ఎకరాకు పదిహేను క్వింటాలు రావలసిన దిగుబడి ఈ సంవత్సరం నాలుగు క్వింటాలు కూడా రావడం లేదని, వచ్చిన ఈ తక్కువ పంట అమ్ముకోవడానికి కూడా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి ఎక్కువ విస్తీర్ణం లో సాగు చేసే కామేపల్లి, కారేపల్లి ఏన్కూర్ మండలాలలో కాకుండా జిన్నింగ్ మిల్లులు ఉన్న ఖమ్మం చుట్టూ ప్రక్కల సిసిఐ కేంద్రాలు ఏర్పాటు చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు పట్ల ఎంత చిత్త శుద్ధి ఉన్నదో అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కామేపల్లి లో సిసిఐ కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజక నాయకులు మాజీ ఉప సర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణ టిడిపి నాయకులు కర్నాటి అశ్విని కుమార్, పి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిభిరం ను విజయవంతం చేయండి

## -సబ్ ఇన్స్పెక్టర్.పి.సంతోష్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఈ నెల 29 న చేపట్టిన మెగా రక్తదాన శిభిరం ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ సూచించారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...వారోత్సవాల సందర్భంగా ఖమ్మం రూరల్ సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు అందించేందుకు పోలీసు అమరవీరుల సంస్మరణ సందర్భంగా రక్తదాన శిభిరం ను నిర్వహించినట్లు తెలిపారు.మండలం లోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు.రక్తదానం చేయటం వలన మరోకరి ప్రాణాలను కాపాడుతున్నట్లు పేర్కొన్నారు.రక్తదానం అన్నిదానాల కంటే మహాదానం అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, యువత శిబిరం కు అధిక సంఖ్యలో రావాలని సూచించారు.ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన కోరారు.

# కన్వెన్షన్ పట్టింపు లేదా...!

## -తమకు సంబంధం లేదంటున్న రెవిన్యూ అధికారులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వంకు ఆదాయం గండి కొడుతున్నా... నిబంధనలు పాటి ంచకుండా ఇక్కడి రెవిన్యూ అది కారులకు మాత్రం పట్టింపు ఉండదు.. కన్వెన్షన్ లేకుండా పంట పొలాలను చెడగొడుతున్నారని ఫిర్యా దు చేసిన రెవిన్యూ అధికారులు మాకేం సంబంధం అంటున్నారు. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి రెవిన్యూ పరిధిలో జాతీయ రహదారి టోల్ గేట్ వద్ద కొంత మంది పచ్చటి పంట పొలాలను చెడగొట్టి ప్లాట్లను చేసేందుకు భారీ ఎత్తున మట్టిని తరలిస్తున్నారు. స్థానికులు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదు...పైగా తమ పరిధి కాదని..పంచాయతీరాజ్ శాఖ అధికారులకు చెప్పాలని ఉచిత సలహా ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెవిన్యూ అధికారుల తీరు పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లుస్థానికులు తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మార్మోమోగిన శ్రీరామదాసు కీర్తనలు...!

## -చెన్నె నుంచి వచ్చిన 70 మంది భక్తుల కచేరీ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని భక్తరా మదాసు ధ్యా న మందిరం లో శ్రీరామ, రామదాసు కీర్తనలతో మారుమోగింది.చెన్నె కు చెందిన భక్తులు వెంకటవరదన్ గురువు నేతృత్వంతో ఆదివారం మందిరం కచేరీ నిర్వహించారు.తొలుత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన చరిత్ర ను తెలుసుకున్నారు.ఆయన వాడిన బావి,ఆడిటోరియం ను పరిశీలించారు. అనంతరం రామదాసు, త్యాగయ్య,అన్నమయ్య కీర్తనలతో నిర్వహించిన కచేరీ విశేషంగా ఆకట్టుకుంది.శ్రీరామదాసు నామం ను మారుమో గించారు. కచేరీ చేసిన భక్తులకు గ్రామానికి చెందిన భక్తరామదాసు విద్యుత్ కళాపీఠం ప్రతినిధి పెండ్యాల గోపాలకృష్ణమూర్తి భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో పూజారి సామిత్రి రమేష్,పురాణం దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలపై 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

చంద్ర నరేంద్రకుమార్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – రైతాంగ సమస్యలు పరిష్కరించాలని 28న సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతుల రూ 2 లక్షల రుణాన్ని పూర్తిగా రద్దు చేయాలని, రైతాంగం పండిస్తున్న పంటలకు మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని పేర్కొన్నారు.రైతు భరోసా పథకం రెండు పంటలకు వర్తింపచేయాలని, రైతుల వివిధ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సిపిఐ పార్టీ నాయకులు,కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయ్యాలని కోరారు.

# హమాలి కూలి రేట్ల చర్చలు విఫలం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– మండలంలో హమాలీ కూలీ రేట్లు పెంచాలని, జరిగిన చర్చలు విఫలమైనందున సమ్మె చేస్తున్నట్లు ఆదివారం హమాలీలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగి జనరల్ బాడీ సమావేశం లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి చంద్రన్న వర్గం జిల్లా కార్యదర్శి బాణోత్ ఊక్లా, న్యూడెమోక్రసి జిల్లా నాయకులు భూక్య హర్షు, సిపిఐఎం జిల్లా నాయకులు రేపాకుల శ్రీనివాస్ మాట్లాడారు. ప్రతి సంవత్సరం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల ప్రకారం కూలి రేట్లు పెంచాలని రెండు దఫాలు గా అంటే 2020, 2022 సంవత్సరం లో గత రెట్లు పై 9శాతం పెంచుకున్నామని, అదే విధంగా ఈ సంవత్సరం కూడా పెంచాలని డిమాండ్ చేశామని కాని,ఈ సంవత్సరం రేట్లు పెంచుటకు అంగీకరించకుండా వ్యాపారస్తులు వెళ్లి పోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులు అందరూ 9 శాతం పెంచే వరకు సమ్మె లో కొనసాగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ ముఠా మేస్త్రీ లు బొడ. మంచా, భూక్య బాలాజీ, భూక్య. దళ్ సింగ్ , ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, న్యూడెమోక్రసి మండల నాయకులు భూక్య నర్సింగ్, నాగేశ్వరరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**జూలూరుపాడు, సూర్య(మేజర్న్యూస్)** – మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన పంపిన్ని భాగ్యమ్మ ఇటీవల మరణించారు. ఆమె దశ దిన కార్యక్రమాన్ని ఆదివారం కుటుంబ సభ్యులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రాందాస్ నాయక్ పాల్గొని భాగ్యమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, పాపిన్ని జనార్దన్, మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రావు, మంగీలాల్ నాయక్, తాళ్లూరి వీరయ్య, తాళ్లూరి అచ్చయ్య, బాదావత్ సామ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు పాదయాత్రకు భారీగా తరలి వెళ్లిన నాయకులు





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)** – ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ చేపట్టినా మాల మహానాడు మహా పాదయాత్రకు చంద్రుగొండ మాల మహానాడు మండల అధ్యక్షుడు బదుగు శంకర ఆధ్వర్యంలో మాలలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మూడవ రోజు ఆదివారం పాదయాత్ర భద్రాద్రి కొత్తగూడెంలో ప్రారంభమైంది. ఈ పాదయాత్రలో చంద్రుగొండ మండలం నుంచి భారీ సంఖ్యలో మాలలు స్వచ్ఛందంగా పాల్గొని పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ విషయంలో పునరాలోచించి అందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా అధ్యక్షులు పూల రవీందర్, మండల అధ్యక్షుడు బదుగు శంకర్, దాసరి రామారావు, బదుగు గణేష్, ఇల్లంగి బాలకృష్ణ, పానేం నరేంద్ర, బేతి వంశీకృష్ణ, నందునూరి వినోద్, బేతి నాగబాబు, కొండ వంశీ, తలారి పవన్ కళ్యాణ్, తలారి అరవింద్, బదుగు సీతారాములు, బేతి నాగరాజు, తలారి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ డే వేడుకలు






**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఎస్జీఎఫ్) 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు లక్ష్మీదేవిపల్లి మండలంలోని సెంట్రల్ పార్కులో ఘనంగా నిర్వహించారు. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాసిం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు సంఘం వెంకట పుల్లయ్య, సింగరేణి ఎడ్యుకేషన్ సెక్రటరీ గుండా శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం వ్యాఖ్యాత అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్జి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ( సింగరేణి రిటైర్డ్ అధికారి ),సీడీపీఓ కనకదుర్గ, కోశాధికారి చిట్టిమల్ల బ్రహ్మం చారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డింపుల్ శర్మ బొడ్డు శ్రీనివాస్, విజయకుమార్ శనగ రామచందర్, ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూరి మెహరున్నిసా,కోశాధికారి సోనా, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం. జ్యోతిరాణి, నసీం పాషా, జరీనా బి ,ఉమాకిషోర్ , కవిత, న్యాయవాది అడపాల మహలక్ష్మి, కుమారి, ఛాయాదీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ చాలీసా విశ్వశాంతి విరాట్ పారాయణ.





**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** – మండలపరిధిలోని ఈకే విద్యాలయం ప్రాంగణంలో హనుమత్సేవాసమితి, మాస్టర్ ఈకే సేవాసమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా విరాట్ పారాయణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం సుమారు 1000 మంది భక్తులతో ఉదయం 5 గంటలనుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగింది. ఈ కార్యాక్రమంలో భక్తులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది. హనుమత్ ఉపాసకులు జె.చిరంజీవి రావు , జి .రవిచంద్ర, చలం, రవికాంత్, బిఎస్ఎన్ఎల్ రామచంద్రరావు, హనుమంతరావు ,నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు హాజరయ్యారు. అన్నిప్రాంతాల ప్రజలు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని పూజలు నిర్వహించారు. ప్రత్యేక అతిథిగా కొత్తగూడెం డి ఎస్ పి అబ్దుల్ రెహ్మాన్ పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ , సాబీర్ పాషా,జీవీకే మనోహర్ , నాగసీతారాములు, రంగాకిరణ్, శివరాం, జి.శివరామకృష్ణ , డాక్టర్ విజయకుమార్, సత్యసాయి సేవాసమితి సభ్యులు, పట్టణప్రముఖులు పాల్గొన్నారు.

# కొమ్ముగూడెం,కరివారిగూడెం గ్రామాల మధ్య రోడ్డు నిర్మించండి

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు వినతి పత్రం అందజేత**

**రోడ్డు సమస్యను ఎమ్మెల్యే కి వివరించిన దుర్గాప్రసాద్**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్ )**మండల పరిధిలోని కొమ్ముగూడెం,కరివారిగూడెం గ్రామాల మధ్య బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది.ఇటీవల కురిసిన భారీ వర్షానికి బీటి రోడ్డు కొట్టుకుపోయి పెద్ద గుంతలు ఏర్పడి రెండు గ్రామాల మధ్య ప్రజల రాకపోకల ప్రయాణాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భారతీయ గోర్ బంజారా పోరాట సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు వివరించారు.రోడ్డు గుంతల మయం కావడంతో రెండు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొమ్ముగూడెం, కరివారిగూడెం గ్రామపంచాయతీలకు కలిపే బీటీ రోడ్డును కొత్తగా నిర్మాణం చేపట్టి,ప్రయాణికులు,రైతులకు అసౌకర్యం కలుగకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని దుర్గాప్రసాద్ ఎమ్మెల్యే కు వినతిపత్రం అందించారు.అందుకు స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ కమిటీలు, లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరపాలి

**పత్తి పంటకు గిట్టుబాటు ధర రూ 10వేలు ఇవ్వాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**



**కొత్తగూడెం టౌన్ , సూర్య (మేజర్ న్యూస్) –** ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం వేసే కమిటీలు అలాగే లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. ఆదివారం స్థానిక మంచికంటి భవన్ లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ఏర్పాటు చేస్తున్న కమిటీలు ఇళ్ల లబ్దిదారుల ఎంపిక వార్డు గ్రామ కమిటీల ద్వారా జరపాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూం ఎంపిక తన అన్యులు కార్యకర్తలకు కేటాయించి గందరగోళం సృష్టించిందని తిరిగి ఈ ప్రభుత్వం అలా చేయకుండా పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరపాలని అందుకు మున్సిపాలిటీలో వార్డులు మండలాల్లో గ్రామ కమిటీలు ప్రాతిపదిక చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ప్రజలకు పట్టాలు ఇచ్చి మొదటి దశ ఇందిరమ్మ ఇల్లు వారికే కేటాయించాలని, ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం జిల్లాలో పత్తి పంట చేతికి వచ్చిందని ప్రభుత్వం క్వింటాకు రూ 10వేలు మద్దతు ధర ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు ఇటీవల కాలంలో వచ్చిన వర్షాల మూలంగా చాలా పంటలు దెబ్బతిని పోయాయని ఈ సందర్భంలో పత్తికి గిట్టుబాటు ధర ఇవ్వడం ద్వారా కొంతమేరకు రైతులకు మేలు చేసే అవకాశం ఉందని ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలని ఆయన సూచించారు. జిల్లా కేంద్రంలో ఉన్న కొత్తగూడెం ప్రభుత్వ మరియు మాత శిశు హాస్పిటల్ లో అనేక సమస్యలు ఉన్నాయని ప్రధానంగా డాక్టర్ల కొరత సౌకర్యాలు కొరత వేధిస్తోందని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఈ హాస్పిటల్ లో అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే రమేష్, కొక్కెరపాటి పుల్లయ్య, ఎంబి నర్సారెడ్డి ఎం జ్యోతి, కారం పుల్లయ్య, కే బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కున్సోత్ ధర్మ, దొడ్డ రవికుమార్, గద్దం స్వామి, రేపాకుల శ్రీనివాన్, భూక్య రమేష్, చిలకమ్మ, పద్మ, సున్నం గంగ, దొడ్డ లక్ష్మీనారాయణ, నిమ్మల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా చింతలచెర్వు వెంకన్న..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా మందలపల్లి ప్రకాష్ నగర్ కు చెందిన చింతలచెర్వు వెంకన్న ను నియమించినట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్ సీ సెల్ ఆధ్వర్యంలో సోమవారం నియామక పత్రాన్ని అందచేశారు. ఈ క్రమంలోనే మండల ఎస్ సి సెల్ కన్వీనర్ గా భాద్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక శాసన సభ్యులు జారె ఆదినారాయణ,టీపీసీసీ మహేష్ గాడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ దిశలోనే వెంకన్న మాట్లాడుతూ ఎస్ సి కమ్యూనిటీ అభివృద్ధి కి కృషి చేస్తానని పార్టీ అభివృద్ధి కి సహకారం అందిస్తానని తెలిపారు.

# పాడ్య మహేష్ దశదినకర్మలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని నాగుపల్లి గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన పాడ్యా మహేష్ దశదిన కర్మలకు అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ హాజరై య్యారు. ఈ క్రమంలో మహేష్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు





**పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని భక్తులు అధికసంఖ్యలో దర్శించుకున్నారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించి తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తేదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు సిబ్బంది పర్యవేక్షించారు.

**శాశ్వత అన్నదానమునకు విరాళములు**

పెద్దమ్మగుడిలో త్వరలో చేపట్టబోయే శాశ్వత అన్నదానమునకు భద్రాచలంకు చెందిన అమ్మవారి భక్తులు సిహెచ్. సాయిఆశ్రియ రూ. 5,116/– లను విరాళంగా అందజేశారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదమును అందచేశారు.

**ఈ నెల 30 న ఆలయంలో "రుద్రహోమం"**

"మాసశివరాత్రి" సందర్భంగా ఈ నెల 30 న దేవాలయ ఆవరణలోని యాగశాలలో "రుద్రహోమం" ఉదయం 9.00గంటల నుండి మధ్యాహ్నం 1.00 వరకు అత్యంత వైభవంగా, శాస్త్రోక్తముగా నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు . ఈ రుద్రహోమములో పాల్గొన్న వారికి రుద్రుడు (శివుడు) కష్టములు, దారిద్ర్యము, రుణబాధలు, ఇతర ఇబ్బందుల నుండి విముక్తులను చేసి ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలను కలుగచేయును. ఈ రుద్రహోమంలో పాల్గొను భక్తులు ముందుగా గానీ, అదే రోజు గానీ రూ. 1,516/– లను కట్టి గోత్రనామములు నమోదు చేసుకొని హోమంలో పాల్గొనాలన్నారు. పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదము అందచేయబడునని, ప్రత్యేక్షంగా పాల్గొనలేని భక్తుల పేర సంకల్పం చేసి హోమము నిర్వహించబడునని తెలిపారు. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 సంప్రదించాలని కోరారు.

# పదోన్నతి పొందిన ఉద్యోగులను అభినందించిన జియం



**ఇల్లందు సూర్య, (మేజర్ న్యూస్)–** బదిలీ వర్కర్ పోస్ట్ నుండి జనరల్ మజ్దూర్లుగా పదోన్నతి పొందిన ఉద్యోగులను ఏరియా జియం జాన్ ఆనంద్ అభినందించి పదోన్నతి పత్రాలను ఆదివారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న మొత్తం 2,349 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాలకు ఉత్తర్వుల పత్రాలను కూడా విడుదల చేశారు. సంస్థలో చేరినప్పటి నుంచి క్యాలెండర్ సంవత్సరంలో భూ గర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు,విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేశారు. అందులో భాగంగా ఇల్లందు ఏరియాలో పని చేస్తున్న 9 మంది ఉద్యోగులు జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించిన నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. అలాగే గైర్హాజరీలు చేస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడిన తర్వాత కంపెనీ కల్పించే అనేక అదనపు అవకాశాలను, సౌకర్యాలను పొందే వీలుంటుంది. ముఖ్యంగా అంతర్గత ఖాళీలను భర్తీ చేసే సమయంలో వీరికి అవకాశం లభిస్తుంది. సింగరేణిలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇదొక తొలిమెట్టుగా భావించవచ్చని, జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ అయినవారందరికి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి పదోన్నతి పొందిన ఉద్యోగులకు ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామస్వామి,డిజియం పర్సనల్ జివి మోహన్ రావు,ఎన్విరాల్మెంట్ అధికారి ధనుంజయ రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, సి.హెచ్.పి ఇంచార్జ్ క్రిస్టఫర్, పిట్ సెక్రటరీలు లచ్చిరాం, యాదగిరి ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఈ నెల 29 న ఉమ్మడి ఖమ్మం జిల్లా బాలబాలికల హాకీ, కరాటే ఎంపికలు

**ఉమ్మడి జిల్లాల విద్యాశాఖాధికారులు**



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** ఈ నెల 29 తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14,17 బాలబాలికల హాకీ, కరాటే ఎంపికలు నిర్వహించనున్నారని ఉమ్మడి జిల్లాల విద్యాశాఖాధికారులు ఈ.సోమశేఖరశర్మ, ఎం.వెంకటేశ్వరాచారిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.దీనిలో భాగంగా మంగళవారం ఉదయం 09 గంటలకు స్థానిక రామచంద్ర కాలేజ్ క్రీడా ప్రాంగణంలో హాకీ, గాజులరాజాం బస్తీ హనుమాన్ టెంపుల్ దగ్గర గల ఎంపవర్ మెంట్ సెంటర్ లో కరాటే ఎంపికలు జరుగుతాయని తెలిపారు.ఈ ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు 6వ తరగతి నుండి. 10వ తరగతి వరకు చదువుతూ 2008 జనవరి 1వ తేదీ తరువాత జన్మించిన వారు 17సంవత్సరాలకి అర్హులని, అదేవిధంగా 2011 జనవరి 1వ తేదీ తరువాతా జన్మించిన వారు 14 సంవత్సరాలకి అర్హులని తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు జిరాక్స్, ఫోటోతో కూడిన ఎలిజిబిలిటీ ఫామ్, స్టడి సర్టిఫికెట్ తో హాజరు కావాలని తెలిపారు. ధ్రువీకరణ పత్రములు తీసుకొనిరాని వారిని ఎట్టి పరిస్థితులలోను ఎంపికలకు అనుమతించ బడరని ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శులు వాసిరెడ్డి నరేష్ కుమార్ ,కె.నర్సింహమూర్తిలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులు అందరు కూడా ఈ నియమ నిబంధనలు పాటిస్తూ క్రీడాకారులు సకాలంలో హాజరు అయ్యేలా చూడాలని కోరారు. పూర్తి వివరాలకు వి.నరేష్ కుమార్ 9951274678, నర్సింహా మూర్తి 7989731339,ప్రేమ్ కుమార్ 9949446551 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# సింగరేణి సంస్థ లో ఫిట్టర్ కేటగిరి-1 పోస్ట్ ల భర్తీ కొరకు అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఫిట్టర్ (ట్రైనీ) కేటగిరి–1 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము సింగరేణి మహిళా డిగ్రీ , పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. 123' ఖాళీలకు గాను అర్హులయిన '62' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా '46' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. ఈ పరీక్షను జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సి పి.సామ్యూల్ సుధాకర్, జిఎం (ఈ,ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు లు పర్యవేక్షించారు. పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ , సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు.

# కల్లు గీత వృత్తిని పరిశ్రమగా గుర్తించాలి..

## -తెలంగాణల మేమెంతో మాకంత వాటా ఇవ్వాల్సిందే.. బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీను

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి అక్టోబర్27)తెలంగాణ రాష్ట్రంలో కల్లు వృత్తిని పరిశ్రమగా గుర్తించి గీతాకార్మికులకు సిబ్సీడీపై రుణాలు ఇవ్వాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీను డిమాండ్ చేశారు.కారేపల్లిలో గౌడు జన హక్కుల పోరాట సమితి(గౌడ మోకుదెబ్బ) మండల సదస్సు తాళ్లూరి చంద్రయ్య, కోయిల శ్రీను అధ్యక్షన ఆదివారం గంగమ్మతల్లి కమ్యూనిటీ హాల్లో జరిగింది.ఈసదస్సులో సుంకర శ్రీను మాట్లాడుతూ..అప్కారిపై సర్వహక్కులు గౌడులకే ఇవ్వాలని,తెలంగాణలో జనాభాలో మేమెంతో మాకంత వాటా దక్కాల్సిందేనన్నారు.బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పొడకంటి రాంబాబు, జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరగాని వెంకన్నగౌడ్లు మాట్లాడుతూ బహుజన రాజ్యం సాధించటమే మోకు దెబ్బ ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు.కల్లు గీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5వేల కోట్లు కేటాయించి గీత వృత్తి ప్రోత్సహించాలన్నారు. ఏజన్సీలోని కల్లుగీత కార్మికులను ఓస్టీలుగా గుర్తించి సంఘాలను రెన్యూవల్ చేయాలని దానికి సంబంధించిన జీవో ఉన్నా రెన్యూవల్లో జాప్యం చేస్తున్నార్నారని ఆరోపించారు.రైతు భీమా లాగా గీతకార్మికులకు భీమాను రూ.10లక్షలకు పెంచి అమలు చేయాలని కోరారు. జీవో నెం.560ను అమలు చేస్తూ ప్రతి కల్లుగీత



సొసైటీకి 5 ఎకరాల భూమిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావు, నాయకులు పొలగాని శ్రీనివాసరావు, లింగన్నబోయిన లక్ష్మన్,దారా వెంకయ్య, తాళ్ల శ్రీను,గడ్డమీది రామారావు,రమేష్, పాసిన్ని నాగేశ్వరరావు,చీమలదారి సత్యం, మామిళ్ల శ్రీనివాస్,తాళ్లు చంద్రకళ, కాసగాని రామారావు,పబ్బుల శేయ్య,పానిగంటి సత్తిగౌజ్,జలకం వెంకన్న,తాళ్లూరి కోటయ్య,కాసగాని ఉపేందర్,గాదె సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# సలాంని పరామర్శించిన కూనంనేని..

ఖమ్మం (సూర్య బ్యూరో):



సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉద్యమకారుడు మాస్ లీడర్ మొహమ్మద్ సలాంను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబాశివారావు ఈ రోజు సలాం నివాసంకు వెళ్లి కొంతకాలం నుండి అనారోగ్యానికి గురియ్యి విశ్రాంతి తీసుకుంటున్న సలాంను పరామర్శించారు. పార్టీ కార్యకర్తలు, కుటుంబసభ్యులతో కలిసి ధైర్యం చెప్పారు. ఉద్యమకారులకు ప్రజల్లో నిత్యం ఉండి పని చేసే వారికీ ప్రశాంతత ఉండదని ఎప్పుడు ఉద్యమ స్పూర్తి ఉంటుందని సాంబశివరావు అన్నారు. సలాం అనారోగ్యానికి గురి కావటం చాలా బాధాకరం అని తొందరగా కోలుకొని ఉద్యమల్లో రావాలని నాయకత్వం వహించాలని సాంబశివరావు అన్నారు. పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్, జంబూల జితేందర్రెడ్డి, నగర నాయకులు యానాలి సాంబశివరెడ్డి, నూనె శేశిధర్, sk చానా, జ్వల నర్సింహారావు, D.సురేష్ నాయక్, m నాగేశ్వరావు, మాల కొండయ్య, dr ఖాసీం పాషా, ముజామ్మిల్, d శేఖర్ తదితరులు పాల్గున్నారు.

# కరచాలనం ముద్దు...!

## - బొకేలు... శాలువాలు వద్దు..!!
## - నేరుగా వచ్చి పుట్టిన శుభాకాంక్షలు తెలిపే వారికి మంత్రి పొంగులేటి సూచన
## - సమాజ, సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు

ఖమ్మం సూర్య బ్యూరో :



బొకేలు... శాలువాలు వద్దని... కరచాలనమే ముద్దని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేడు పుట్టినరోజు సందర్భంగా తనను నేరుగా కలిసి శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే మిత్రులు... శ్రేయోభిలాషులు... అభిమానులు... నాయకులు.... కార్యకర్తలందరూ అవేమి లేకుండానే రావా లని సూచించారు. బొకేలు... శాలువాలు.. మెమెంటోలు... కేక్ లకు అయ్యే ఖర్చులను సమాజ, సామాజిక కార్యక్రమాలకు వినియోగించాలని కోరారు. అనవసరమైన ఖర్చులను తగ్గించాలన్నారు. ఆయా ప్రాంతాల్లోనూ హంగు ఆర్భాట కార్యక్రమాలను తగ్గించుకుని, పేద విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ, పేద ప్రజలకు వస్త్రాల పంపిణీ, మెడికల్ క్యాంపు, రక్తదాన, అన్నదాన కార్యక్రమాలంటి సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్క తన అభిమాని దీనిని గమనించాలని కోరారు.

# డి.ఎ ప్రకటించినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఉద్యోగుల కృతజ్ఞతలు...

## - ఖమ్మంలో ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసి కృత్షతలు తెలిపిన ఉద్యోగ జెఏసి నేతలు

ఖమ్మం (సూర్య బ్యూరో):



క్లిష్టసమయంలో సైతం ఉద్యోగులపై మమకారంతో డి ఏ ప్రకటించినందుకు గాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కు ఉద్యోగ సంఘాల నేతలు కృత్షతలు తెలిపారు. ఆదివారం ఖమ్మం పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో ఉద్యోగ సంఘాల నేతలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి సత్కరించారురాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా ఉద్యోగుల గురించి ఆలోచించిన ప్రభుత్వం నిజంగా ఉద్యోగ పక్షపాతి అని అన్నారు. ఆర్థిక మంత్రిగా ఉద్యోగుల బాగోగులు ఆలోచించి డి ఏ ప్రకటించడం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నది సాహసాపేపేత నిర్ణయమని నేతలు పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర జె ఏ సి అధ్యక్షులు మారం జగదీశ్వర్ సైతం హర్షం వ్యక్తం చేశారాన్నారు. అలాగే నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర JAC vice chairman దేవరకొండ సైదులు, TGO జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, TNGOs నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, గంగవరపు బాలకృష్ణ, కొమరగిరి దుర్గాప్రసాద్, తాల్లూరి శ్రీకాంత్, ఎర్రా రమేష్, ఆంజనేయులు, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, రుక్మారావు, శంకర్, అస్లాం, మట్టా శ్రీను, తదితరులు పాల్గొన్నారు...

**ఉద్యోగులంతా మా కుటుంబసభ్యులే ...**

రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఉద్యోగి యోగక్షేమాలు చూడటం మా ప్రభుత్వ భాధ్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులందరూ మా కుటుంబ సభ్యులని అన్నారు. కేవలం డి ఏ లే కాకుండా ప్రతీ సమస్యను పరిష్కరిస్తామన్నారు.

# శ్రీ కోటమైసమ్మ తల్లి ఆలయంపై రాజకీయంలు చేస్తే సహించం..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి అక్టోబర్27)మండలం ఉసిరికాయలపల్లిలో గల శ్రీ కోట మైసమ్మ తల్లి కోరుకున్న వారికి కొంగుబంగారంగా వెలసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాక సరిహద్దు నాలుగైదు జిల్లాల ప్రజలు ఆలయానికి దర్శనార్థం వస్తారు.ఆలయ నిర్వహణ అభివృద్ధి పట్ల భక్తులు పూర్తి నమ్మకం సంతృప్తిగా ఉన్న కారణంగానే ప్రతి సంవత్సరం (దసరా) విజయదశమి రోజున ఐదు రోజులపాటు పెద్ద జాతర జరుగుతుంది. లక్షలాది భక్తులు ఈ జాతరలో పాల్గొని వారి కోరికలను అమ్మవారికి విన్నవించుకుంటారు.అంతటి ప్రతిష్ఠాత్మకమైన దేవాలయంపై కొంత మంది కావాలని ఆలయం పై,ఈ ఆలయం యొక్క భూమిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వ్యక్తిగత ప్రయోజనం పొందడానికి ప్రయత్నిస్తున్నారు.ఈ ఆలయం పూర్తిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనం లో,పూర్తి పర్యవేక్షణలో ఆలయ కార్య నిర్వహణ పనులు జరుగుతుంది.ఈ ఆలయానికి ఒక కార్యనిర్వాహణాధికారి అదేవిధంగా జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో అధికారులు ఉంటారు.ఈ ఆలయం 2008 సంవత్సరం నాటికి అప్పటి తాసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్,వీఆర్ఓ మరియు రెవిన్యూ ల్యాండ్ సర్వేయర్ పర్యవేక్షణలో ఆనాటి సర్పంచ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వరంగల్,అసిస్టెంట్ కమిషనర్ ఖమ్మం,కార్యనిర్వాహణాధికారి గ్రామస్తుల సమక్షంలో ఆలయానికి సుమారు ఎనిమిది ఎకరాల భూమిని సరిహద్దులతో ప్రభుత్వానికి అప్పజెప్పడం జరిగింది.ఇది పూర్తిగా పారదర్శ కం.ఆనాటి నుండి ఈనాటి వరకు ఆలయం అన్ని విభాగాలలో అభివృద్ధి సాధిస్తూ ఉన్నది.నీటి సమస్య, విద్యుత్ సమస్య లను అధిగమిస్తూ అదేవి ధంగా సదుపాయార్థం సత్రాలు,మూత్రశాలలు,ఇతరతర సదుపాయాలని సమకూరుస్తూ ఆలయం తెలంగాణలో మంచి గుర్తింపు తెచ్చుకుంది .ఆలయానికి సమకూరే ప్రతి రూపాయి ఆదాయం,ఆదాయ వనరులన్నీ పూర్తిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో,పర్యవేక్షణలో జరుగు తుంది.కానీ కొంత మంది వ్యక్తులు,గ్రామస్తులు కాని వారు,ఈ ఆలయం పై దుష్ప్రచారం చేయడం వలన ఊరికి,ఆలయానికి చెడ్డ పేరు వస్తుంది.ఇదే



పునరావృతం అయితే గ్రామస్తులుగా సహించేది లేదని గ్రామ స్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇస్లావత్ శంకర్ నాయక్,గంపిడి నాగేశ్వరరావు,భూక్య మాన్ సింగ్,లకావత్ గోపీనాథ్,పొడుగు రమేష్, ఉండం కుమార్,రాందాస్,రమేష్,హత్తి రామ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

-రాష్ట్ర కమిషన్ కు వన్నె తేవాలి ఎమ్మెల్యే కోరం కనకయ్య

-కొత్త లింగాల నుండి పాత లింగాల వరకు కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

నిత్యం ప్రజా సమస్యల ఏజెండానే ధ్యేయంగా పని చేస్తు ముందుకు కదులుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న నేత రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్ రెడ్డి ని ఇటీవల తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ రైతు కమిషన్ సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఆదివారం ఆయన స్వగ్రామమైన మండల లోని పాత లింగాల గ్రామానికి వస్తుండగా భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎదురెళ్లి కొత్త లింగాల కోట మైసమ్మ తల్లి గుడి వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం గోపాల్ రెడ్డి కోట మైసమ్మ దేవాలయంలో మొక్కులు చెల్లించుకొని కొత్తలింగాల లోని మాజీ మంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ర్యాలీగా పాత లింగాల చేరుకున్నారు. అనంతరం జరిగిన సన్మాన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ నిరంతరం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా రామిరెడ్డి కుటుంబం ఎదురు నిలిచి పనిచేస్తూ వచ్చిందని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొని కామేపల్లి మండలాన్ని కాంగ్రెస్ కంచుకోటగా మార్చిందని తెలిపారు. అలాంటి కుటుంబానికి చెందిన గోపాల్ రెడ్డి కి తెలంగాణ ప్రభుత్వం సంచిత స్థానం కల్పించడం శుభ పరిణామమని అన్నారు. అలాంటి వ్యక్తిని తాను సన్మానించడం గొప్ప అవకాశం గా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, డీసీసీబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు భానోత్ సుజాత మంగీలాల్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, గబ్రు నాయక్, సునీత లక్ష్మీనారాయణ, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దమ్మాలపాటి సత్యనారాయణ, ఆర్ గోపిరెడ్డి, నరసింహ నాయక్, దేవండ్ల రామకృష్ణ, మాజీ ఎంపీపీ లు ఎం. సరిరాం నాయక్ , జర్పుల లక్ష్మణ్ నాయక్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించాలి... గోసు.మధు..

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

పేద ప్రజా పెన్నిధి అప్పాంధవుడు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి.శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపిపి గోసు.మధు ప్రకటనలో తెలిపారు.సోమవారం నిర్వహించే పుట్టినరోజు వేడుకను మండలంలోని బస్వాపురం గ్రామ సమీపంలో గల కస్తూరిబా పాఠశాలలో విద్యార్థుల నడుమ ఏర్పాటు చేయనున్నట్లు కార్యక్రమం సందర్భంగా రోగులకు,అనాథపిల్లాకు పాలు,పండ్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు.ఈ పుట్టినరోజు వేడుకకు పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గోసు.మధు కోరారు.

## తెలంగాణ ఉద్యమకారులకిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం అమర వీరుల స్తూపం దగ్గర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు ,ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు కొన్ని హామీలను ప్రవేశపెట్టిందని, ప్రతి ఉద్యమకారుడికి 250 చదరపు గజాల స్థలాన్ని ఇస్తానని , అమరవీ రుల కుటుంబాలను ఆదుకుంటామని ,అమరవీరుల కుటుంబాలకు 25 వేల రూపాయల పెన్షన్ ని ఇస్తానని హామీ ఇచ్చారని,ఆ మాటను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిమాండ్ చేశారు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారనీ, మాకు సోనియా గాంధీ మీద అపారమైన విశ్వాసం నమ్మకం ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్ ,బచ్చల పద్మాచారి, రాచమల్ల ఉమా యాదవ్, లింగన్న బోయిన సతీష్, రెడ్డబోయిన వరలక్ష్మి ,ఎస్ డి బురాన్, శ్రీనివాస్ నాయక్, ఆసిఫ్ ,పెళ్లూరు విజయకుమార్ ,వసీం, నవీన్, కామని అనంతలక్ష్మి ,స్వరూప, ధనలక్ష్మి, యాక లక్ష్మి, జయ తదితరులు పాల్గొన్నారు

## ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ను కలిసిన తెలంగాణ ఐ కె పి విఓఏ ఉద్యోగుల సంఘం నాయకులు



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

తెలంగాణ ఐ కే.పి వి. ఓ.ఏ ఉద్యోగులు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ను మర్యాద పూర్వకంగా కలిశారు.రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) లో గ్రామ స్థాయిలో 18,000 మంది విఓఏలు (గ్రామ సంఘాల సహాయకులుగా పని చేస్తున్నామని,19 సంవత్సరాల నుండి గ్రామాలలో మహిళల అభ్యున్నతికి మహిళ స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తూ చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి లోన్స్ ఇప్పించి తిరిగి సక్రమంగా లోన్స్ చెల్లించే విధంగా ప్రోత్సహిస్తున్నామని ,ద్వారా మహిళా సంఘాలు నిర్వహిస్తున్న లావాదేవీలన్నీ పుస్తక నిర్వహణ చేస్తూ ఎస్ఎన్ఎ లైవ్ మీటింగ్ పెట్టి అన్ని సంఘాలు ఆన్లైన్లో ఎంట్రీ చేస్తునామని,మహిళా సంఘాల పనులే కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్నిరకాల సంక్షేమ పథకాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని సంఘం బాధ్యులు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం వచ్చి 9 ఏళ్ళు దాటినా విఓఏల బ్రతుకులు ఏమీ మారలేదని విఓఏలకు (సెర్ప్) నుండి కేవలం రూ.5,000/-ల గౌరవ వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని విఓఏలతో కొత్త కొత్త సర్వేలు, చేపిస్తూ,ఎస్.హెచ్.జీ,వి.ఓ ఆన్లైన్ పనులతో పని భారం పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామ స్థాయిలో వివోఏలు అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారు. సమస్యలు పరిష్కరించాలని చాలాసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చామన్నారు. పనికి తగిన గుర్తింపు గానీ, వేతనం గానీ ఇవ్వడం లేదన్నారు. రోజురోజుకు పని భారం పెంచుతూ పని భద్రత కల్పించకుండా ఐకేపీ విఓఏలను ప్రభుత్వం విస్మరిస్తున్నదని, ప్రభుత్వం విఓఏలకు కనీస వేతనం అమలు చేయాలని, మా సమస్యలు పరిష్కరించాలని విన్నవించుకుంటూ, సమస్యలను క్రింద తెలియజేశారు. ప్రతినెల వి. ఓ ఏ వ్యక్తిగత ఖాతాకు వేతనాలు చెల్లించాలని, ఐ.కే.పి,వి. ఓ.ఏ, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని,కనీస వేతనం రూ.26000/-లు ఇవ్వాలనీ, రూ. 10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని, గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు చెల్లించాలని,జాబ్ చార్టతో సంబంధం లేని ఆన్లైన్ పనులతో సహా ఇతర పనులు చేయించవద్దనీ,సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లైవ్ మీటింగ్స్ రద్దు చేయాలనీ,అర్హులైన విఓఏలను సీసీలుగా ప్రమోషన్స్ కల్పించాలని తదితర డిమాండ్లతో కూడిన వినిపత్రాన్ని మంత్రి కి అందించారు.

## ఒక్క డి. ఏ ప్రకటనతో ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి

-రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం విచారకరం పి.ఆర్.టి.యు రఘునాథ పాలెం మండల కమిటీ

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ఐదు వాయిదాల కరువు భత్యం(డిఎ) పెండింగ్ లో ఉండగా ప్రస్తుతం ఒక్క వాయిదాని మాత్రమే విడుదల చేయడం విచారకరమని, ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చినా తక్షణమే బకాయి పడిన మూడు వాయిదాల డిఎ విడుదల చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారని ,అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆర్థం చేసుకుని గత పదినెలలుగా ఓపిక పట్టామని, కానీ ఒక్క వాయిదాను మాత్రమే విడుదల చేయటంతో ఉద్యోగ ఉపాధ్యాయులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలనీ నిత్యవసరాల ధరల విపరీతంగా పెరుగుతున్న ఈ సమయంలో పెండింగ్లో ఉన్న అన్ని డి.ఎ లను విడుదల చేయాలని రఘునాథపాలెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ కేశవరావు తూవాటి సైదుబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చలమల వెంకటేశ్వర్లు బాధ్యులు వెంకట కిషోర్ ,సురేష్ తిరుపతిరావు ,జబ్బార్ , సోమ్లా బాలయ్య ,రంగారావు ,చందన లలిత, మహతి రేబాక తదితరులు పాల్గొన్నారు

## నేడు మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం

– మంత్రి పొంగులేటి శీనన్న జన్మదినం సందర్భంగా నిర్వహణ



ఖమ్మం సూర్య బ్యూరో :

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినం పురస్కరించుకుని నేడు మధ్యాహ్నం 12గంటలకు ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహకల్పలోని మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఖమ్మం రూరల్ మండల పీఎస్ఆర్ యూత్ నాయకులు, మండల కాంగ్రెస్ కమిటీ బాధ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. కావున పీఎస్ఆర్ అభిమానులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.